www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -205 సోమవారం 7 అక్టోబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

# రేవంత్ ట్రాప్‌లో విపక్షాలు

- ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి రేవంత్ రెడ్డి మూసి ప్రాజెక్టు విషయంలో ప్రత్యేకమైన ఆసక్తితో ఉన్నారు.
- కేవలం శుభ్రం చేయడం కాకుండా ఆ నది చుట్టూ ఆర్థిక వ్యవస్థను నిర్మించాలని అనుకుంటున్నారు
- ప్రస్తుతం ఆక్రమణలు తొలగించే దశలో ఉన్నారు.
- రేవత్ రెడ్డి ఆ ప్రాజెక్టును లార్జర్ ప్రాజెక్టుగా మార్చారు
- అయితే ఇప్పుడు ఆక్రమణల్ని కూల్చివేతను బీఆర్ఎస్ వ్యతిరేకించడం ప్రారంభించింది.
- బీఆర్ఎస్‌కు బీజేపీ కూడా జత కలిసింది.

ప్రజావినికిడి,హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయాల్లో మూసి ప్రక్షాళన ప్రాజెక్టు ప్రత్యేకతను సంతరించుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి రేవంత్ రెడ్డి మూసి ప్రాజెక్టు విషయంలో ప్రత్యేకమైన ఆసక్తితో ఉన్నారు. విదేశీ పర్యటనల్లోనూ నగరాల్లో ఉన్న నదులను.. వాటి నిర్వహణను పరిశీలించారు. అలాగే హైదరాబాద్‌లోనూ అభివృద్ధి చేయలనుకుంటున్నారు. కేవలం శుభ్రం చేయడం కాకుండా ఆ నది చుట్టూ ఆర్థిక వ్యవస్థను నిర్మించాలని అనుకుంటున్నారు. అందుకే ప్రతి దశలోనూ ఫాలో చేస్తున్నారు. ప్రస్తుతం ఆక్రమణలు తొలగించే దశలో ఉన్నారు. అయితే ఈ ఆక్రమణలు తొలగించే ముందు మిగతాది 2లో...



## భూమికి మరో ముప్పు

- దూసుకువస్తున్న మరో భారీ సౌర తుఫాను!
- ఇది కమ్యూనికేషన్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం
- ఈ సౌర తుఫాను భారత్‌పై ఎక్కువగా ప్రమాదం ఉండదు
- ఇది ఉపగ్రహాలతో పాటు టెలికమ్యూనికేషన్స్‌కు అంతరాయం కలిగించే ఛాన్స్
- ఈ సౌర తుఫానును పరిశీలిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు



- బీజేపీపై కేజ్రీవాల్ విమర్శలు
- వచ్చే ఏడాది సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతారు
- ఢిల్లీలో చేసిన ఏ ఒక్క పనైనా 22 రాష్ట్రాల్లో ఒక్క ఏదాదిలో చేయాలి
- ఢిల్లీ ప్రజల ప్రేమ, మద్దతు, నమ్మకమే నా నిజాయితీకి నిదర్శనం
- అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఉన్నాయి
- అక్కడ చేసిన మంచి పని ఒక్కటి చెప్పాలి



## సికింద్రాబాద్ నుంచి గోవాకు కొత్త రైలు

- ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- గోవా టూర్‌కు వెళ్లే పర్యాటకుల సౌకర్యార్థం అందుబాటులోకి మరో కొత్త రైలు
- కొత్త రైలు పర్యాటకుల ప్రయాణ అవకాశాల్ని పెంచనుంది.

ప్రజావినికిడి,హైదరాబాద్ :

హైదరాబాద్ మహానగరం నుంచి తరచూ గోవా టూర్‌కు వెళ్లే పర్యాటకుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే మరో కొత్త రైలును అందుబాటులోకి తెచ్చింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు రెగ్యులర్ సర్వీసులు సికింద్రాబాద్ నుంచి ఈ నెల 9న, వాస్కోడగామా నుంచి ఈ నెల 10న ప్రారంభమవుతాయి. మిగతాది 2లో...

## వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా.. ముఖ్యమంత్రికి సోయి లేదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణం
- కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారు




ప్రజావినికిడి,హైదరాబాద్ :

రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణమని విమర్శించారు. పొలం ఉన్న రైతులనూ పొట్టుబెట్టుకుంటున్నరు, కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారని దుయ్యబట్టారు. రైతుకు రక్షణ వలయంగా ఉన్న మిగతాది 2లో...

## కాంగ్రెస్ మోసాలపై చర్చించండి

- అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు చేయలేకపోగా..
- మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదు
- రుణమాఫీ పూర్తి చేయలేదు.. రైతు బంధును నిలిపివేశారు
- యువతకు హరీశ్‌రావు పిలుపు..



ప్రజావినికిడి,హైదరాబాద్ :

గతేడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు మిగతాది 2లో...

## ఎవరు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదు



- మూసీ సుందరీకరణ ప్రాజెక్టు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం
- మూసీ పరీవాహక ప్రాంతం బఫర్ జోన్‌లో ఉన్న ఇళ్ల తొలగింపు
- మూసీ నిర్వాసితులను ఆదుకుంటామన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ కుటుంబం పేదలను రెచ్చగొడుతోందని ఆగ్రహం
- మూసీ నది అంటే మురికి కూపం అనే పేరు స్థిరపడిపోయింది
- ప్రజలు నిరాశ్రయులవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా?
- మూసీ నిర్వాసితులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

ప్రజావినికిడి,హైదరాబాద్ :

మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టును సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ క్రమంలో మూసీ నది పరీవాహక ప్రాంతం బఫర్ జోన్ లో ఉన్న ఇళ్లను తొలగిస్తోంది. ఈ నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. మూసీ విషయంలో ఎవరూ అడ్డుపడ్డా ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ మురికిని ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మూసీని అభివృద్ధి చేయ్యొద్దని ప్రతిపక్షాలు అంటున్నాయని, ఎందుకు చేయ్యొద్దో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ శిల్పకళా వేదికలో నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ పరివాహక ప్రజలు ఆ మురికి ప్రాంతంలో పుట్టి అక్కడే ఉంటున్నారని, వారి భౌవిష్యత్తు మిగతాది 2లో...



## త్వరలోనే నూతన రెవెన్యూ చట్టం తీసుకొస్తాం

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రైతులు ఇబ్బందులు పడకుండా ఈ చట్టం దేశంలోనే ఆదర్శంగా ఉండబోతుంది
- అధికారుల నుంచి సూచనలు, సలహాలు ఆహ్వానిస్తాం
- రాష్ట్రంలో 10,900 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి
- ప్రతి రెవెన్యూ విలేజ్‌కు రెవెన్యూ అధికారిని నియమించాలని అధికారులు కోరుతున్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు ఏర్పాటు



- ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ విద్యార్థులను సిద్ధం చేస్తాం
- తెలంగాణలో రూ.5 వేల కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లు
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌ల నమూనా విడుదల
- కార్యక్రమానికి హాజరైన తెలంగాణ మంత్రులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు నెలకొల్పుతున్నామన్న భట్టి
- గత ప్రభుత్వం పేద విద్యార్థులను పట్టించుకోలేదన్న కోమటిరెడ్డి

ప్రజావినికిడి,హైదరాబాద్ :

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ నవీకరణకు కీలక చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ లు నెలకొల్పాలని నిశ్చయించింది. ఒక్కో స్కూల్ కాంప్లెక్స్ కు 20 నుంచి 25 ఎకరాల స్థలం కేటాయించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాఠశాలల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాన్సెప్ట్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. సచివాలయంలో రెసిడెన్షియల్ స్కూల్స్ డిజైన్లను ఇవాళ(ఆదవారం) విడుదల చేశారు. సచివాలయంలో భట్టి మిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ విద్యార్థులను సిద్ధం చేయబోతున్నామని తెలిపారు.

ఓ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ల నమూనా విడుదల చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రూ.5 వేల కోట్లతో ఈ స్కూల్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, ఈ ఏడాది నుంచే అన్ని నియోజకవర్గాల్లో స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తున్నామని భట్టి విక్రమార్క వివరించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు రాష్ట్ర ప్రజలకు దసరా కానుక అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులను పట్టించుకోలేదని



విమర్శించారు. చదువుకుంటే బాగుపడతారనేది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో 20-25 ఎకరాల్లో రెసిడెన్షియల్ స్కిల్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఒక్కో పాఠశాలకు రూ. 25 నుంచి 26 కోట్ల ఖర్చు అవుతుందని చెప్పారు. ఇప్పటి వరకు చాలా రెసిడెన్షియల్ స్కూళ్లకు పక్కా భవనాలు లేక అద్దె భవనాలు ఉన్నాయని చెప్పారు. ఒకటోతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే దగ్గర బోధన చేస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా రెసిడెన్షియల్ స్కూళ్లపై కసరత్తు చేశామన్నారు.

ప్రస్తుత రెసిడెన్షియల్ స్కూలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. 662 స్కూళ్లకు పక్కా భవనాలు లేవని అన్ని అద్దె భవనాలేనని చెప్పారు. ఈ ఏడాది 5 వేల కోట్ల రూపాయలు రెసిడెన్షియల్ స్కూళ్లకు ఖర్చు చేస్తామని అన్నారు. కులమత, లింగ భేదం లేకుండా రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్లు ఉంటాయని స్పష్టం చేశారు. పేద పిల్లలు తాము ఏదో మిస్సవుతున్నామని అనుకోకూడదని అన్నారు. అవసరమైతే ప్రతీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్మాల్ థియేటర్ కడుతామని అన్నారు.

ఈనెల 11న సాధ్యమైనన్ని పాఠశాలలకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఇప్పటికే 24 నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక పూర్తయిందని అన్నారు. వీలైనంత త్వరగా ప్రతీ నియోజకవర్గంలో ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. 7 నెలల్లో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల నియామకం సొసైటీ ద్వారా జరుగుతుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# సీఎం రేవంత్‌కి ఎంపీ ఈటల ఘాటు లేఖ

**హైదరాబాద్** : తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం హైడ్రాను ఏర్పాటు చేసింది. దీని ద్వారా అక్రమ నిర్మాణాలు.. నదీ గర్భంలో అక్రమంగా నిర్మించిన నిర్మిణాలు కూల్చివేతలో దూకుడుగా వ్యవహరిస్తుంది. దీంతో ఇళ్లు కోల్పోయిన బాధితుల ఆవేదనను రేవంత్ రెడ్డి సర్కార్ పట్టించుకోవడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాంటి వేళ సీఎం రేవంత్ రెడ్డికి మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆదివారం బహిరంగంగా లేఖాస్త్రం సంధించారు. తాను అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పేదల అభ్యున్నతే లక్ష్యంగా కొట్లాడే వ్యక్తినని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా సంస్థకు, హైదరాబాద్ ముంపు గురికాకుండా చూసేందుకు, మూసీ ప్రక్షాళనకు, మూసీను కొబ్బరినీళ్లలా చేసేందుకు, ఎకలాజికల్ బాలన్స్ కాపాడడానికి, విదేశీ పక్షులు రావడానికి, చేపలు పెంచడానికి, పిల్లలు ఈతకొట్టేల చెరువులు తయారు చేయడానికి నేను వ్యతిరేకం కాదని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. చెరువు కన్నతల్లి లాంటిదని ఆయన అభివర్ణించారు. కానీ హైదరాబాద్‌లో ఉన్న ఏ చెరువు కూడా పక్షులకు, చేపలకు నిలయంలాగా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి ప్రేమను పంచి పాలలాంటి నీళ్లను ఇచ్చి జీవం పోసిన చెరువు ప్రస్తుతం భూగర్భంలో విషాన్ని నింపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి దుర్వాసననిస్తుందని చెప్పారు. ఆయా పరిసర ప్రాంతాల్లో ప్రజల రోగాలకు నిలయంగా మారిందన్నారు. ముందు ఈ చెరువుల్లో దుర్గంధాన్ని తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలా చేయకుండా.. 4 దశాబ్దాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల్లో, ప్రభుత్వం అనుమతించిన లే అవుట్‌లలో ఇల్లు నిర్మించుకున్న నిరుపేద ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ మీరు చేస్తున్న అడ్డగోలు కూల్చివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని ఎంపీ ఈటల కుండ బద్దలు కొట్టారు. వారు గొల్లున ఏడుస్తునా, కాళ్ళమీద పడ్డా వదిలిపెట్టడం



లేదన్నారు. వారు కడుపు కాలి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డబ్బులు ఇస్తే కాదు.. పేదల చిరకాల స్వప్నం ఇళ్లు.. దొంగలలాగా దాడి చేసి మీరు చేస్తున్న కూల్చివేతలు.. ఇస్తున్న నోటీసులు ప్రజల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఎంపీ ఈటల రాజేందర్ రాసిన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలంటూ సీఎం రేవంత్‌కు ఈ సందర్భంగా ఈటల రాజేందర్ సూచించారు. ముఖ్యమంత్రిగా మీకేమీ అపరిమిత అధికారాలు లేవని గుర్తు చేశారు. పేదలను ఇబ్బంది పెట్టడానికి కాదు మీకు అధికారం ఇచ్చిందన్నారు. పేదల పక్షాన కొట్లడడం తన కర్తవ్యమని స్పష్టం చేశారు. పదేళ్ళున్న కేసీఆర్ మూసీ ప్రక్షాళన చేస్తానని చేయలేదని గుర్తు చేశారు. మీరు మూసీ ప్రక్షాళన చేస్తానంటే అడ్డుకోమన్నారు. పట్టా భూములను కొనుక్కొని ఇల్లు కట్టుకొని ఉంటున్న వారిని బఫర్ జోన్ పేరుతో అక్రమంగా కట్టుకొని ఉంటున్నారని చిత్రీకరించడం దుర్మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. పిడికెడు అక్రమ ఇళ్లను బూచిగా చూపి కోట్ల విలువ చేసే ఇళ్లను కూలగొడుతున్నారు. నివాసాలపై %=దీ-ఠ% అని రాస్తున్నారన్నారు. ఫణిగిరి కాలనీ, మారుతినగర్, చైతన్య పురి, ప్రజయ్ ఇంజనీరింగ్ సిండికేట్ లాంటి అపార్ట్‌మెంట్స్ అన్నీ పరిశీలించినట్లు వివరించారు.

తాము ప్రజల మధ్య ఉన్నామన్నారు. మీకు తిరిగి చూసే టైం లేదన్నారు. తిరిగి చూసి.. వారి ఆక్రందనాలను ఆవిష్కరించే మమ్ముల్ని కాలకేయులుగా పోలుస్తున్నారని... ఇదేనా మీ భాష మీ సంస్కారం అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఎంపీ ఈటల మండిపడ్డారు. బ్యూటిఫికేషన్ పేరిట మాల్స్ కట్టి పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తావా? మూసీ ప్రక్షాళనకి మీ యాక్షన్ ప్లాన్ ఏమిటీ? డీపీఆర్ ఉందా? ఇళ్ళు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏంటి ? కోట్ల విలువ చేసే ఇల్లు తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తా అంటే ఎలా? సబర్మతి నది ప్రక్షాళనకి రూ. 2 వేల కోట్లు, నమో గంగ ప్రాజెక్ట్‌కి 12 ఏళ్లలో రూ. 22 వేల కోట్లు ఖర్చు పెడితే మూసీ ప్రక్షాళనకు మాత్రం రూ. లక్షా 50 వేల కోట్లు ఎందుకు ఖర్చు అవుతున్నాయి? ఇంతకీ ఈ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు ? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. చెరువుల బఫర్ జోన్ నిర్ధారించకుండ కూల్చివేతలు ఎలా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టా భూముల్లో ఇళ్ళు కట్టుకున్న వారికి ప్రత్యామ్నాయం ఏం చూపిస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తున్న పనులు హైదరాబాద్ భవిష్యత్తుని, అభివృద్ధిని ప్రశ్నార్థకంలో పడేస్తున్నాయన్నారు. స్టేజీల మీద ప్రకటనలు చేయడం కాకుండా.. నిర్ణయాధికారం ఉన్న ముఖ్యమంత్రి అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తే తాము ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. తన కొట్లాట.. రూపాయి రూపాయి కూడబెట్టి నిర్మించుకున్న పేదల ఇళ్ళ కోసం మాత్రమేనని స్పష్టం చేశారు. మీరు లక్షన్నర కోట్లు పెట్టే ఖర్చు పేదల కోసమేనా ? అంత బడ్జెట్ మతలబు ఎంటో తేలాల్సిఉందన్నారు. ఈ విషయాలపై స్పష్టత వచ్చే వరకు తన ప్రతిఘటన ఉంటుందని పేర్కొన్నారు. పదవి ఉన్నా లేకున్నా తాను ప్రజల పక్షాన ఉండే వాడినని ఈ తెలంగాణ సమాజానికి తెలుసునని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# రేవంత్ ట్రాప్‌లో విపక్షాలు

-మొదటిపేజీ తరువాయి

హైడ్రా కూల్చివేతలు సంచనలం రేపాయి. దాంతో తీవ్ర వివాదాస్పదమయింది. రాజకీయ పార్టీల ఇంత కన్నా మంచి అవకాశం రాదన్నట్లుగా ఆక్రణల కూల్చివేత్లని అడ్డుకుంటామని వెళ్లి ప్రజలకు భరోసా ఇచ్చి వస్తున్నారు. కానీ రేవంత్ రెడ్డి వ్యూహాత్మకమైన అడుగులు ముందుకు వేస్తున్నారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు కొత్తది కాదు. భారత రాష్ట్ర సమితి సర్కారులోనే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఆక్రమణల్ని గుర్తించారు. మూసిని సుందీరకరణ చేసేందుకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా ఉన్న దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని దానికి చైర్మన్ ను చేశారు. కానీ అడుగులు ముందుకు పడలేదు. రేవత్ రెడ్డి ఆ ప్రాజెక్టును లార్జర్ ప్రాజెక్టుగా మార్చారు. అయితే ఇప్పుడు ఆక్రమణల్ని కూల్చివేతను బీఆర్ఎస్ వ్యతిరేకించడం ప్రారంభించింది. బీఆర్ఎస్‌కు బీజేపీ కూడా జత కలిసింది. దీంతో ఆక్రమణదారుల వద్దకు వెళ్లి కూల్చి వేయనివ్వబోమని భరోసా ఇస్తున్నారు. కానీ గతంలో కేటీఆరే ఆక్రమణల్ని కూల్చివేయాలని ఆదేశిస్తున్న వీడియో కాంగ్రెస్ నేతలు వైరల్ చేశారు. మూసి ఆక్రమణ దారులు స్వయంగా ఖాళీ చేసి వెళ్లిపోతున్నారని ప్రభుత్వం చెబుతోంది . వారికి ఉచితంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తున్నామని కూడా చెబుతున్నారు. అయితే బీజేపీ నేతలు మాత్రం బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని బెదిరిస్తున్నారని తాను నిరూపిస్తానని అంటున్నారు. కానీ అలాంటి నేతలు తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని చెప్పేలా రేవంత్ రెడ్డి పక్కా వ్యూహం పాటించారు. మూసీని ప్రక్షాళన చేయకపోతే నల్లగొండ ప్రజలు విషం తాగాల్సి వస్తుందన్నారు. మూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తే నల్లగొండలో సమస్య వస్తుందన్న అభిప్రాయం కల్పించారు. ఇప్పుడు బీఆర్ఎస్ కూడా .. మూసి ప్రక్షాళకు వ్యతిరేకంగా కాదని నిర్వాసితులకు న్యాయం చేయాలన్నవాదన వినిపించాల్సిన పరిస్థితి వచ్చింది. గత నాలుగు రోజులుగా మూసి ఆక్రమణల విషయంలో రేవంత్ రెడ్డి వెనుకడుగు వేస్తారని అనుకున్నారు. అందుకే ఆ ఆపేసిన క్రెడిట్ తమకు అంటే తమకు దక్కాలని రాజకీయ పార్టీలు పోటీలు పడ్డాయి. కానీ వెనక్కి తగ్గే ప్రశ్నే లేదని స్పష్టమన సంకేతాలు పంపారు.అంటే. .. మూసి ప్రక్షాళన ప్రాజెక్టు కొనసాగుతుందని తేల్చేశారు. నిజానికి న్యాయవ్యవస్థ కూడా ఆక్రమణల్ని సమర్థించదు. నిబంధనల ప్రకారం కూల్చేయాలనే చెబుతుంది. అందుకే రేవంత్ ధైర్యంగా ముందుకెళ్తున్నారని అనుకోవచ్చు.

# పోలీస్ శాఖలో ప్రక్షాళన...

**హైదరాబాద్** : తెలంగాణలో పోలీస్ ప్రక్షాళన షురూ అయ్యింది. అక్రమ దందాకు వత్తాసు పలుకుతున్న పోలీసు అధికారులపై వేటు పడింది. మల్టీజోన్-2 లోని తొమ్మిది జిల్లాలలో అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయడంలో విఫలమైన ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలను విఆర్ లో పెడుతూ మల్టీజోన్-2 ఐజీపీ వి. సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో ఇప్పటికే సదరు అధికారులను బదిలీ చేయడం జరిగింది.ప్రస్తుతం వేటు పడినవాళ్ళలో సంగారెడ్డి రూరల్, తాండూర్ రూరల్, తాండూరు టౌన్ సీఐలతోపాటు వీపనగండ్ల, బిజినేపల్లి, తెలకపల్లి, వంగూరు, ఉప్పునూతల, సంగారెడ్డి రూరల్, పెద్దేముల్, యాలాల్, తుంగతుర్తి, ఆత్మకూర్(రా), పెన్ పహాడ్, వాడపల్లి, హాలియా, ఎస్ఐలను విఆర్ లో పెట్టారు. వీరిలో కొందరికి ఇసుక అక్రమ రవాణాలో ప్రత్యక్షంగా, పరోక్ష సహకారం ఉండటంతో వారిపై డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐజీ సత్యనారాయణ పేర్కొన్నారు. త్వరలో వీరిని లూప్ లైన్‌కు ట్రాన్స్‌ఫర చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నిఘా అధికారుల నివేదికలు, ఇతర ఎంక్వయిరీల ఆధారంగా ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని వెల్లడించారు.ప్రధానంగా ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది. అదేవిధంగా వాగుల్లో, నిషేధిత నది ప్రాంతాలలో ఎక్కడబడితే అక్కడ విచక్షణ రహితంగా ఇసుకను తవ్వకాలు జరుగుతున్నాయి. అదేవిధంగా పర్యావరణ సమతుల్యానికి భంగం వాటిల్లే అవకాశం ఉండటంతో ప్రభుత్వం, రాష్ట్ర డీజీపీ ఈ విషయంలో సీరియస్‌గా ఉండడంతో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని ఐజీ తెలిపారు. ఇప్పటి నుండి ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణా జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.అలాగే, కొండమల్లేపల్లి హోంగార్డు, జడ్చర్ల హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ అక్రమ ఇసుక రవాణాలో వసూళ్లు పాల్పడటంతో డీఏఆర్ కు అటాచ్ చేయ డం జరిగింది. ఇక తదుపరి చర్యలు పిడిఎస్ రైస్ అక్రమ రవాణా మీద ఉంటుందని ఐజీ హెచ్చరించారు. దీనిపై ఇప్పటికే రహస్య విచారణ జరుగుతోందన్నారు. పిడిఎస్ రైస్ అక్రమ రవాణాలో స్థానికులే కాకుండా, అంతర్రాష్ట్రంగా చేసే ప్రధాన నిందితులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీలకు ఐజీ సత్యనారాయణ ఆదేశించారు. పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా, గాంబ్లింగ్, మట్కా పూర్తిగా బంద్ కావాల్సిందేన్నారు. గాంబ్లింగ్, మట్కా జరిగితే సంబంధిత పోలీసు అధికారులపై కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే వికారాబాద్‌లోని మర్పల్లిలో గెస్ట్ హౌస్ లో పేకాట నిర్వహిస్తున్న ప్రభాకర్ సేట్, రఫిక్‌లకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు ఐజీ సత్యనారాయణ. రఫీ మీద సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయడం జరిగింది. పేద, మధ్య తరగతి వ్యక్తుల నుండి దోపిడి చేసే ఈ గాంబ్లింగ్ పట్ల ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని ఆయన స్పష్టం చేశారు. మల్టీజోన్-2 లో గాంబ్లింగ్ వాసనే రాకూడదు. జిల్లాల్లో ఎక్కడ కూడా గాంబ్లింగ్ జరగకుండా చూసే బాధ్యత అయా జిల్లాల శాఖ లదే అని ఐజీ సత్యనారాయణ స్పష్టం చేశారు.ఇదిలావుంటే, బాధ్యతా యుతంగా వ్యవహారించాల్సిన పోలీసులు నిర్లక్ష్యం వహిస్తే సహించేదీలేదన్నారు ఐజీ సత్యనారాయణ. ఈ క్రమంలోనే వికారాబాద్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌పై వేటు వేశారు. సీఐ నాగరాజును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి కేసులో అలసత్వం, దర్యాప్తులో అవకతవకలకు పాల్పడినందుకు జోగిపేట ప్రస్తుతం స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ.నాగరాజును సస్పెండ్ చేశారు..

## సికింద్రాబాద్ నుంచి గోవాకు కొత్త రైలు..

-మొదటిపేజీ తరువాయి

సికింద్రాబాద్-వాస్కోడగామా (17039) రైలు ప్రతి బుధ, శుక్రవారాల్లో.. వాస్కోడగామా-సికింద్రాబాద్ (17040) రైలు ప్రతి గురు, శనివారాల్లో బయల్దేరుతాయి. ప్రస్తుతం సికింద్రాబాద్-వాస్కోడగామా మధ్య రెగ్యులర్ సర్వీసు (17603) అందుబాటులో ఉంది. అది, మంగళ, బుధ, శుక్ర వారాల్లో ఇది నడుస్తోంది. ప్రయాణికుల నుంచి తీవ్ర డిమాండ్ ఉండటంతో ఈ రైలు ఎప్పుడూ కిటకిటలాడుతుంది. హైదరాబాద్ నుంచి వాస్కోడగామాకు మరో రైలు (17021) ఉంది. కానీ ఈ రైలు వారంలో ఒక రోజు మాత్రమే నడుస్తుంది. ఈ రైలులో టికెట్లు దొరకడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో కొత్త రైలు పర్యాటకుల ప్రయాణ అవకాశాల్ని పెంచనుంది. అదనంగా సీట్లు అందుబాటులోకి రానున్నాయి.

## కాంగ్రెస్ మోసాలపై చర్చించండి..

-మొదటిపేజీ తరువాయి

చేయలేకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదన్నారు. రుణమాఫీ పూర్తి చేయలేదని.. రైతు బంధును నిలిపివేశారని.. రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారని ఆరోపించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అన్నారని.. పది నెలలు



గడిచినా అతీగతి లేదన్నారు. నాలుగు వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారని విమర్శించారు. ఈ దసరాకు మీ ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ - బలాయ్ తీసుకుంటూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించాలని పిలుపునిచ్చారు. మీ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడిక్కడ నిలదీయాలన్నారు.

## వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా.. ముఖ్యమంత్రికి సోయి లేదు

-మొదటిపేజీ తరువాయి

పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం చోటుచేసుకున్నది చెప్పారు. వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ముఖ్యమంత్రికి చలనం లేదని, ప్రభుత్వానికి బాధ్యత లేదని ఫైరయ్యారు. దసరా పండుగ వేళ వ్యవసాయాన్ని



దండుగలా మార్చిన సీఎం రేవంత్ కు రైతన్నల చేతిలో దండన తప్పదని హెచ్చరించారు. అన్నదాతలు ఆత్మస్థయిర్యం కోల్పోవద్దని కోరారు. ముంచే రోజులు తొందర్లోనే పోతాయని, మంచి రోజులు మళ్లీ వస్తాయంటూ ట్వీట్ చేశారు. “పొలం ఉన్న రైతులనూ పొట్టుబెట్టుకుంటున్నారు. కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారు. ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణం. ఓవైపు సాగునీటి సంక్షోభం. మరోవైపు రుణమాఫీ ద్రోహం. ఇంకోవైపు రైతుభరోసా మోసం. కౌలు రైతులకూ అందని సాయం. రైతుకు రక్షణ వలయంగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం. వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా చలనం లేదు. ముఖ్యమంత్రికి సోయి లేదు.. ప్రభుత్వానికి బాధ్యత లేదు. దసరా పండుగ వేళ వ్యవసాయాన్ని దండుగలా మార్చిన.. సీఎం రేవంత్ కు రైతన్నల చేతిలో దండన తప్పదు. అన్నదాతలారా ఆత్మస్థయిర్యం కోల్పోకండి. ముంచే రోజులు పోతాయ్.. మళ్లీ మంచిరోజులొస్తాయ్.”

## త్వరలోనే నూతన రెవెన్యూ చట్టం తీసుకొస్తాం

**హైదరాఆద్** : రాబోయే కొద్ది రోజుల్లో ఆర్వోఆర్ 2024 చట్టం తీసుకురాబోతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని డిప్యూటీ కలెక్టర్లు, 257 రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులు, 970 తహసీల్దార్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఇబ్బందులు పడకుండా ఈ



చట్టం దేశంలోనే ఆదర్శంగా ఉండబోతుందన్నారు. అధికారుల నుంచి సూచనలు, సలాహాలు ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10,900 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి రెవెన్యూ విలేజ్‌కు రెవెన్యూ అధికారిని నియమించాలని అధికారులు కోరుతున్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రితో సమావేశమై ఇంకా అనేక అంశాలు చర్చిస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో 2024 %=ా=% తీసుకురాబోతున్నాం. భూములు ఉన్న ప్రతి ఒక్క ఆసామికి భరోసా ఇవ్వాలన్నదే ప్రభుత్వం ఆలోచన అని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి పాలన ఇచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు.

## ఎవరు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదు

-మొదటిపేజీ తరువాయి

తరాలూ అలాగే బతకాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎవరు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదని, మూసీ మురికిని వదిలిస్తామని స్పష్టం చేశారు. మూసీ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

“ఇవాళ మూసీ నది అంటే మురికి కూపం అనే పేరు స్థిరపడిపోయింది. ప్రజలు నిరాశ్రయులవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా? మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గంధమల్ల రిజర్వాయర్లతో ఎవరి భూములు పోలేదా? మల్లన్నసాగర్ పరిధిలో రైతులను కొట్టి, తొక్కించి, బలవంతంగా ఖాళీ చేయించారు.

కేసీఆర్ కుటుంబం ఇప్పుడు పేదలను రెచ్చగొడుతోంది... కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏనాడైనా పేద ప్రజల కోసం ఏమైనా చేశారా?” అని రేవంత్ రెడ్డి నిలదీశారు. అనవసర విమర్శలు పక్కనబెట్టి, మూసీ నిర్వాసితులను ఎలా ఆదుకుందామో సలహాలు ఇవ్వండి అని విపక్షాలకు సూచించారు.


మూసీ ప్రాంత ప్రజలకు మంచి జీవితం ఉండొద్దా?, వాళ్ల పిల్లలు చదువుకోవద్దా?, వాళు బాగుపడొద్దా? అంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. వాళ్లందరినీ బాగు చేసే మంచి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో మొత్తం 10వేల కుటుంబాలు ఉన్నాయని, ఆరు నెలల నుంచి ఎన్యుమరేట్ చేయించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 33టీమ్‌లను పెట్టి ఇంటింటికీ తిప్పి ప్రతి ఒక్కరి వివరాలను సేకరించినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం అవేర్‌నెస్ ప్రొగ్రామ్‌లో భాగంగా మార్కింగ్ చేస్తున్నట్లు చెప్పారు. ఎంత వరకూ బఫర్ జోన్ ఉందనేది వివరిస్తున్నామని, నష్టపోయే వారికి పరిహారం ఇవ్వనున్నట్లు నిర్వాసితులకు చెప్తున్నట్లు రేవంత్ తెలిపారు. మూసీలో గుడిసెలు వేసుకున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చి ఆత్మగౌరవంతో బతకాలని చెప్తున్నట్లు పేర్కొన్నారు. బఫర్ జోన్‌లో ఉన్న వారిని ఏ విధంగా ఆదుకోవాలో ఆలోచన చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## సికింద్రాబాద్ నుండి గోవాకు వెళ్లే రైలుకు స్వాగతం పలికిన బిజెపి నాయకులు..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఆదివారం రోజు షాద్ నగర్ రైల్వే స్టేషన్లో సికింద్రాబాద్ టు గోవాకి అదనంగా రెండవ రైలు ప్రారంభించిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జండా ఊపి ప్రారంభించడం జరిగింది గతంలో ఉన్న ట్రైన్ అలాగే కొత్తగా ప్రారంభించిన ట్రైన్ షాద్ నగర్ లో స్టాప్ ఇవ్వడం జరిగింది దీని అభినందిస్తూ ఆదివారం రోజు షాద్ నగర్ బిజెపి పట్టణ శ్రేణులు ఆ రైలుకు ఘన స్వాగతం పలికి ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,చెట్ల వెంకటేష్ శ్రీనివాస్,మటమ్ రిషికేష్,మల్చలం రాము,జి.బాల్రెడ్డి నరసింహ కుడుముల బాలరాజ్ ఎల్ సాయి కుమార్ బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## గౌరెల్లి గుట్ట స్వర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి.. ఆలయ చైర్మన్ గా నెల్లూరి రాజు.. వైస్ చైర్మన్ గా చేచల శ్రీనివాస్..



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్ మెట్టు):
అబ్దుల్లాపూర్ మెట్టు మండలం గౌరెల్లి గ్రామ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ గా నెల్లూరి రాజు వైస్ చైర్మన్ చేచల శ్రీనివాస్ గా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో నియమితులయ్యారు శాలువా కప్పి చైర్మన్ ను వైస్ చైర్మన్ ను ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు అనంతరం ఆలయ చైర్మన్ నెల్లూరు రాజు మాట్లాడుతూ స్వర్ణ గిరి లక్ష్మీనరసింహ దేవాలయం ముందు ముందు అభివృద్ధి పదంలో నడిపిస్తానని మల్ రెడ్డి రంగారెడ్డి ఆశీస్సులతో స్వర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డెవలప్మెంట్ చేస్తానని గ్రామ పెద్దల సహకారంతో కలసి ముందుకు పోతానని అన్నారు నా మీద నమ్మకంతో నాకు సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నిరుడు రాజు,చేట్టి రాజేష్,గ్యార దివ్య దాస్,గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గ్యార భగవాన్ దాస్,బి బ్లాకు మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్,కూర ఆనంద్, నెల్లూరి బలరాం,కూర నవీన్,గ్యార అశోక్, కుంట దర్శన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాహుల్ బొజ్జకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శ..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఇటీవల కన్నుమూసిన పౌర హక్కుల నేత బొజ్జా తారకం సతీమణి,సీనియర్ ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జా మాతృమూర్తి.. ప్రముఖ రచయిత్రి బి. విజయభారతి సంస్మరణ కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించారు. రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగులో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి దళిత మహిళ విజయభారతి ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.వారి తండ్రి బోయి భీమన్న అద్భుతమైన రచనలు చేశారని.. వారి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని విజయభారతి కూడా ప్రాచీన సాహిత్యం,ఆధునిక సాహిత్యంలో విశేష కృషి చేశారని ఆయన గుర్తు చేశారు.

## టీపీఎఫ్ 15వ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయండి..

**షాద్ నగర్ లో టీపీఎఫ్ కరపత్రం విడుదల చేసిన ప్రజాసంఘాల నాయకులు**



ప్రజావినికిడి,(షాద్ నగర్): టీపీఎఫ్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పడి నేటికీ 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 9వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 15 ఏళ్ల ఉద్యమ ప్రయాణంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ సదస్సు ను నిర్వహిస్తున్నట్లు టిపీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అర్జునప్ప టీపీఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ సుధాకర్ టిపిజెఏసి షాద్ నగర్ కన్వీనర్ టీజీ శ్రీనివాస్ పాలమూరు అధ్యయన వేదిక రంగారెడ్డి జిల్లా కన్వీనర్ రవీంద్రనాథ్ డిటిఎఫ్ సభ్యులు వెంకటయ్య తదితరులు కరపత్రం విడుదల చేశారు.

# చేగురు దుర్గామాత అమ్మవారి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం..




ప్రజావినికిడి,(నందిగామ):
చేగురు దుర్గామాత అమ్మవారి దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసిన మూడో వార్డు ఆవుల అనుసుయ నరసింహ కుమారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల శివశంకర్,
అన్నదానం ప్రారంభించిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్,
చేగురు గ్రామంలో దుర్గామాత సేవా సమితి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, హాజరయ్యారు.శ్రీ దుర్గా మాత మండపం వద్ద మూడో వార్డు నెంబర్ ఆవుల అనసూయ,నరసింహ కుమారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల శివశంకర్,తన సొంత ఖర్చుతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్ ప్రారంభించారు. అనంతరం దేవీ నవరాత్రుల సందర్భంగా ఆవుల శివశంకర్,దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల శివశంకర్ మాట్లాడుతూ, దుర్గాదేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు దైవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ సేవలో ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని అప్పుడే మానసిక ప్రశాంతత ఉంటుందని ఆయన అన్నారు. దుర్గామాత ఆశీస్సులు చేగుర్ ఉమ్మడి గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్, నందిగామ మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్, వెంకమ్మగూడ మాజీ ఉపసర్పంచ్ మొగిలిగిద్ద మధు గౌడ్, చేగుర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం, పశువుల బుచ్చయ్య, ఎం.రాజు గౌడ్,చేగుర్ రేషన్ డీలర్ యం. శ్రీనివాస్ గౌడ్,ఎం. భాస్కర్ గౌడ్,చిలుక మారి నరసింహ, తీగపూర్ ఆంజనేయులు, గుండాల సాంముల్లెయ్య, బుగ్గోనిగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాలయ్య, బుగ్గ భాస్కర్,వడ్డే శ్రీనువాస్,కొత్తూర్ ఫోటోగ్రాఫర్ రాణా, సోల్పేట్ శ్రీనివాస్ గౌడ్, కావాలి భీమయ్య, ఆవుల బుగేష్, దుర్గామాత కమిటీ సభ్యులు మంకాల యాదయ్య,సోల్ పెట్ శ్రీనివాస్ గౌడ్,గారెల జంగయ్య,గారెల గోపాల్,గడియ శ్రీకాంత్ గౌడ్,గోస్తి శరత్,సోలిపేట తేజ, గోస్తి శరత్,సోల్పేట్ సన్నీ గౌడ్,గ్రామ పెద్దలు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# సౌంత్ అండ్ పార్క్ కమ్యూనిటీ హాల్ లో లేనస్ డయాగ్నొస్టిక్స్ వారు ఫ్రీ హెల్త్ క్యాంప్..





ప్రజావినికిడి,(నాగోల్):
ఆదివారం రోజు నాగోల్ డివిజన్ లోని సౌంత్ అండ్ పార్క్ కమ్యూనిటీ హాల్ లో టి.రవికుమార్ (జనరల్ సెక్రటరీ) ఆధ్వర్యంలో నిర్వహించిన లేనస్ డయాగ్నొస్టిక్స్ వారు ఫ్రీ హెల్త్ క్యాంప్ అలాగే ఫ్రీ మెడిసిన్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది.ఈ క్యాంప్ ముఖ్య అతిథిగా హాజరైన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,
ఇట్టి క్యాంప్ లో డెంటల్ చెకింగ్ ఐ చెకింగ్,జనరల్ ఫిజీషియన్,ఈసిజి దీంతో పాటు ఉచిత మందుల పంపిణీ చేయడం జరిగింది. కాలనీ వాసులు అందరూ ఈ మెడికల్ క్యాంప్ నీ ఉపయోగించుకోవాలి అని,మీకు ఎలాంటి సమస్యలు ఉన్న చెక్ చేపించుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో సౌత్ అండ్ పార్క్ ప్రెసిడెంట్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ ఎంవీఎస్ మూర్తి, జాయింట్ సెక్రటరీ రాజేష్ రావు,ట్రెజరర్ రామకృష్ణ, హెల్త్ క్యాంప్ డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ గఫూర్, స్నేహ,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్, నర్సు రేణుకా, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రుల వ్యాఖ్యలే గందరగోళంగా ఉన్నాయి...

**కాంగ్రెస్ పాలనలో మంత్రుల ఎవరిదారి వారిదే.. - బీజేపీ నాయకురాలు ఎం. రాజేశ్వరి...**



ప్రజావినికిడి,(మెట్టుగూడ): రుణమాఫీ లెక్కలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిన బిజెపి నేతలకు అర్థం కావడం లేదని దీక్షల పేరుతో కొత్త డ్రామాలు ఆడుతున్నారని రైతులను గందరగోళ పరుస్తున్నారని మంత్రులు తుమ్మల నాగేశ్వరావు కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని హామీల అమలుపై మంత్రుల వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు పొంతన లేదని బీజేపీ రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రుల మధ్య సమన్వయం లేక ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడుతూ, రుణమాఫీ పై రైతులను గందరగోళపరుస్తున్నారని అన్నారు.ఒక మంత్రి మొత్తం మంది రైతులకు రుణమాఫీ చేశామంటే మరో మంత్రి సగం సగం మంది రైతులకు రుణమాఫీ అయ్యిందని మిగతా వారికి కూడా త్వరలోనే చేస్తామని ప్రకటన చేయడం మంత్రుల స్థాయి దిగజార్చుకోవడమేనని అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయమని ప్రజల పక్షాన నిలదీస్తే బిజెపి నేతలపై విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు.రభి పంట కోతకు వచ్చిన ఇంతవరకు రైతు భరోసా ఎందుకు రైతుల ఖాతాలో జమ చేయలేదని కౌలు రైతులకు పన్నెండు వేల రూపాయలు ఎందుకు ఇవ్వలేదని వడ్లకు క్వింటాలకు గత ఖరీఫ్ పంట నుండే 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే 500 బోనస్ ఇస్తాము అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. సన్నరకం వడ్లను వ్యాపారులు మూడువేల పైచిలుకు కొనుగోలు చేస్తే ప్రభుత్వం 2800 చెల్లిస్తే రైతులను ముంచినట్లు అవుతుందా తేల్చినట్లు అవుతుందా ప్రభుత్వంలో ఉన్న మంత్రులు తేల్చుకోవాలని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు.

# జెఎస్ హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
వనస్థలిపురం గురుద్వార్ రోడ్డులో హుడా కాలనీ ఏ క్వార్టర్స్ వద్ద నూతన ఏర్పాటుచేసిన జె ఎస్ హాస్పిటల్ ను ఆదివారం ఉదయం ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ, వనస్థలిపురం పరిసరకాలనీలకు గత 20 సంవత్సరాలనుండి పరిచయస్తులైన ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీనివాసులు, గైనకాలజిస్ట్ డాక్టర్ జయంతి గార్ల నేతృత్వంలో ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమని తక్కువ ధరలకే చికిత్సలు నిర్వహిస్తున్నారని అన్నారు. అడిషనల్ యస్ పి శ్రీ రామదాస్ తేజవత్,ఈ సందర్భంలో కూడా కాలనీ గండ్ల ఆనంద్ రాజ్,నెహ్రూనాయక్, వెంకయ్య,సతీష్, సత్యనారాయణ, శ్రీనివాస్ చౌదరి,అమర్జీత్ సింగ్, రమేష్ తదితరులున్నారు.

# భవిష్యత్తులో అందరికీ ఫ్యామిలీ డిజిటల్ కార్డులు..

## రేపటితో ముగియనున్న పైలట్ ప్రాజెక్టు వివరాల సేకరణ..

## వన్ స్టేట్ - వన్ కార్డ్ ద్వారా రేషన్,ఆరోగ్య సేవలు..

## మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి కేఎల్ఆర్..



ప్రజావినికిడి,(మహేశ్వరం):అక్టోబర్ 06,
భవిష్యత్ లో తెలంగాణ ప్రభుత్వం అందించే ఏ సంక్షేమ పథకమైనా వన్ స్టేట్ వన్ కార్డ్ ద్వారానే అందిస్తామని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రేపటితో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టు ముగింపు ఉండటంతో అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ 119 నియోజకవర్గాల్లో 238 గ్రామాలను ఎంచుకుని డిజిటల్ సర్వే నిర్వహించామన్నారు.పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన మహేశ్వరం మండలం పెద్దమ్మతండాలో డిజిటల్ సర్వే రేపటితో ముగియనుందన్నారు.తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసి రేషన్, ఆరోగ్య సేవలు, రైతుబంధు,ఫించన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ డిజిటల్ కార్డు ద్వారా అందిస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు.దీనికి అందరూ సహకరించాలని కోరారు.ఆధార్ సహా ఏదైనా గుర్తింపు కార్డులను అధికారులకు చూపితే డిజిటల్ ఫోటో తీసుకుంటారని కిచ్చెన్నగారు చెప్పారు. పారదర్శకంగా సంక్షేమ పథకాలు ఈ డిజిటల్ కార్డులు దోహదపడతాయని కేఎల్ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ం

# నల్గొండ ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బి.మాన్య నాయక్...

## అభినందించిన టిఎన్జిఓ ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ జిల్లా అధ్యక్షుడు గొల్లపూడి జైపాల్, కార్పొరేషన్ సిబ్బంది...



ప్రజావినికిడి,(నల్గొండ):అక్టోబర్ 6, ఎస్సీ కార్పొరేషన్ నల్గొండ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బి.మాన్య నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు ఈడిగా మన్యా నాయక్ శనివారం చార్జి తీసుకున్నారు.మెదక్ జిల్లా సిపిఓగా పనిచేస్తూ నల్గొండ ఈడిగా బదిలీ అయిన మాన్య నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇదిలా ఉండగా నల్గొండ ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పదవి బాధ్యతలు స్వీకరించిన మాన్య నాయక్ ను టీఎన్జీవో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మరియు మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నల్గొండ జిల్లా శాఖ అధ్యక్షుడు గొల్లపూడి జైపాల్ ఎస్సీ కార్పొరేషన్ డిఐ రాజు, సూపర్ఇంటెండెంట్ గోవర్ధన్ రెడ్డి సిబ్బంది బొకేతో స్వాగతించారు.

# అమ్మవారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
దేవి నవరాతుల్లో భాగంగా ఆదివారం రోజు గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీ నందు భవాని యూత్ అసోసియేషన్ వారు నెలకొల్పిన అమ్మవారి మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి ప్రతిపాదనలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సానుకూల స్పందన...

## డిప్యూటీ కలెక్టర్లు..

## స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల ముఖాముఖి.. సమావేశంలో అంశాల వారీగా పరిష్కారానికి చర్యలు...

## వేదికపైనే రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ని ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశం...







ప్రజావినికిడి, (హైదరాబాద్): అక్టోబర్ 6,డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి ప్రతిపాదనలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సానుకూల స్పందించారు. డిప్యూటీ కలెక్టర్లు / స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల ముఖాముఖి సమావేశంలో అంశాల వారీగా పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు మంత్రి అంగీకరించారు.వేదికపైనే రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ని ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. జూబ్లీహిల్స్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హెచ్ ఆర్ డి లో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల ముఖాముఖి సమావేశాన్ని ఏర్పాటు చేసింది.ఈ సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి చేసిన పలు ప్రతిపాదనలకు మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ని ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు.స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల కేడర్ స్ట్రెంత్ ను పెంచి,సెలక్షన్ గ్రేడ్ గా నిర్ధారించి 33పోస్టులు అప్ గ్రేడ్ చేయాలని, 17మంది సీనియర్ అదనపు కలెక్టర్ కేడర్ అధికారులకు ఐఏఎస్ పదోన్నతికి మార్గం సుగమం చేయాలని, డిప్యూటీ కలెక్టర్ నుండి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ లు గా 50 మందికి పదోన్నతులు కల్పించాలని లచ్చిరెడ్డి చేసిన ప్రతిపాదనలకు మంత్రి తక్షణమే సూత్రప్రాయంగా అంగీకరించారు.33 జిల్లాలలో డీఆర్వో పోస్టులు భర్తీ చేసే అవకాశంపై నుండి పదోన్నతుల ఫైల్ కదిలితే,మరో 80 మంది తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా ఛాన్స్ ఛాన్స్ ఉంటుందని, రెవెన్యూ శాఖ ఉద్యోగులలో ఆత్మస్థైర్యం పెంచి కొత్త రెవెన్యూ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలనే దిశగా రెవెన్యూ మంత్రి ఆలోచన చేస్తున్నారు. తహసీల్దార్ల ఎన్నికల బదిలీలు దసరా కానుకగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.గ్రామ రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచడంలో భాగంగా గ్రామానికో రెవెన్యూ అధికారిని నియమించుటకు ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిసింది.పూర్వ వీఆర్వోలు అలాగే వీఆర్ఏల సేవలను వినియోగించుకోవాలనే ప్రతిపాదనను ప్రభుత్వం ముందు జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ప్రతిపాదించారు. రైతులకు,సామాన్య ప్రజలకు మెరుగైన భూ సేవలు అందించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు వివరించారు.రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచి జవాబుదారీ తనంతో కూడిన సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆలోచన చేస్తున్నదని హర్షద్వానాల మధ్య మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీసిఏ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డితో పాటు ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, నాయకులు బి.గీత, చంద్రారెడ్డి,మాధవి దేవి తదితరులు పాల్గొని వివిధ అంశాలపై సూచనలు అందించారు.

# శ్రీ ప్రత్యంగిరా అమ్మవారికి విశిష్ట అభిషేకం..


## ఉప్పల శ్రీనివాస్ గుప్త..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
వనస్థలిపురం లోని అనితానగర్ ఎంఈ ఫంక్షన్ హాల్ లో శ్రీ ప్రత్యంగిరా భక్త విభాగ్ ధి పార్ట్ ఆప్ రక్షితి రక్షితః ట్రస్ట్ ఆధ్వర్యంలో శివ స్వామి వారి సంకల్పంతో 108 దక్షిణా మృత శంకములతో 108 దంపతులచే 64 ముఖాల అభిషేకము కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విశేష పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన వారికి పుణ్యం కలుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ శివ క్షేత్రం తల్లయపాలెం విజయవాడ కార్యనిర్వహణ అధ్యక్షుడు ఎల్ వి కుమార్ వాసవి ఇంటర్నేషనల్ మహిళ పరివార్ అధ్యక్షురాలు శ్రీమతి అయిత హేమ మరియు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వి. కోటేశ్వరరావు,సంగా జితేందర్,చింతల రజినీకాంత్ గుప్త,బెల్దె రవి కుమార్ ఐ వి ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 18మంది సైబర్ నేరస్థుల అరెస్టు



ప్రజావినికిడి,హైదరాబాద్ :
సైబర్ నేరాలు చేస్తున్న 18మంది వ్యక్తులను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.5 లక్షల నగదు, 26 మొబైల్ ఫోన్లు, 16 ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారంమహారాష్ట్రకు చెందిన నికేష్ భాటి, సంజయ్ బిమాన్ దాస్, రాజస్థాన్, అజ్మీర్‌కు చెందిన యోగేష్‌కుమార్, దేవరాజ్ చంద్రావత్ అలియాస్ నాను, సన్నీ అలియాస్ రోహన్ యాదవ్, మహారాష్ట్రకు చెందిన అమీర్ కాశీనాథ్ జాదవ్, ముంబాయికి చెందిన ఎండి ఆరిఫ్ బర్కాట్ అలీ షేక్, నాగపూర్‌కు చెందిన సాకేత్ సతీష్ టెంబుర్నే, అన్నా గోకుల్ ధాగే, ముంబాయికి చెందిన అజయ్ గోపీనాథ్ మిశ్రా అలిస్ కేశవ్ కుమార్ అలియాస్ కపూర్, బెంగళూరుకు చెందిన రాధీ బేడి, శ్రీధర్, ఉదయ్‌కుమార్, వరుణ్‌కుమార్, కౌశిక్, రాజస్థాన్, భరత్‌పూర్‌కు చెందిన సమీన్ ఖాన్ అలియాస్ షామిన్‌ఖాన్, షేకుల్ ఖాన్ మివాటి అలియాస్ షైకూల్ ఖాన్ కలిసి సైబర్ నేరాలు చేస్తున్నారు.ఇందులో ముగ్గురు నిందితులు సైబర్ నేరాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణలో ఆరు పెట్టుబడుల మోసాలు, ఒక డిజిటల్ మోసం, సెక్స్‌టార్షన్, ఓటిపి, ఇన్సూరెన్స్ మోసం నేరాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిందితులపై 45 కేసులు నమోదయ్యాయి. రాష్ట్రానికి చెందిన పలువురిని మోసం చేసి రూ.6,94,09,661 కొట్టేశారు. దేశవ్యాప్తంగా నిందితులపై 319 కేసులు ఉన్నాయి. నిందితుల బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.1,61,25,876కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వరుసగా సైబర్ నేరాలు జరగడంతో నిందితులపై హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు దృష్టి సారించారు. నిందితులను పట్టుకునేందుకు ఆరు టీంలను ఏర్పాటు చేశారు. ఈ టీములు నిందితులను పట్టుకునేందుకు కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఆపరేషన్ చేపట్టారు. ఆరు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టారు. 18 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశారు. నిందితులు దేశవ్యాప్తంగా సెక్స్ టార్షన్, కొరియర్, పెట్టుబడి పేరుతో వీరు మోసాలకు పాల్పడ్డారని పోలీసులు

# మెట్రో రైల్ ఫేస్ 2 కి, కారిడార్ 4, కారిడార్ 9లో మార్పులు చేయాలి..

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన అందెల శ్రీరాములు యాదవ్..



(మహేశ్వరం):అక్టోబర్ 06,
ఇటీవల మెట్రో రైల్ ఎండి ఎన్ వి ఎస్ రెడ్డి మెట్రో రైల్ ఫేజ్ 2 కి సంబంధించిన కొత్త కారిడార్లను ప్రకటించారు అందులో కారిడార్ 4 విమానాశ్రయ మెట్రో కారిడార్ రూట్ మ్యాప్ ను విడుదల చేశారు. రూట్ మ్యాప్ నాగోల్ నుండి ప్రారంభమై ఎల్బీనగర్ మందమల్లమ్మ చాంద్రాయణగుట్ట ఆరంగర్ మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు 36 కిలోమీటర్లు ఉంటుందని కారిడార్ 9 శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ వరకు 40 కిలోమీటర్లు అనగా 4, 9 కారిడార్లు కలిపితే 76 కిలోమీటర్లు గా ప్రకటించారు. దీంట్లో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కారిడార్ 4,9 రూటును మార్చాల్సిందిగా దానికి నాగోల్,ఎల్బీనగర్,మంద మల్లమ్మ..బాలాపూర్, చౌరస్తా..శివాజీ చౌక్, ఆర్ సి ఐ మీదుగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ మహేశ్వరం గేట్ కందుకూర్ ఫోర్త్ సిటీ వరకు కొత్త రూట్ మ్యాప్ ను ప్రతిపాదించారు.ఈ కొత్త రూట్ మ్యాప్ ద్వారా 76 కిలోమీటర్లు మెట్రో లైన్ కేవలం 41 కిలోమీటర్ల తో పూర్తి చేయవచ్చని కేంద్ర మంత్రివర్యులు,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి కి వినతి పత్రం, కొత్త రూట్ మ్యాప్ ను అందజేశారు.దానికి గాను కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి కి మెట్రో రైల్ ఎండి కి కూడా రూట్ మ్యాప్ ను వినతిపత్రం అందజేయాలని శ్రీరాములు కి తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ,కౌన్సిలర్ కాంటెకర్ మధుమోహన్, కార్పొరేటర్లు బిక్షపతి చారి బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఎలాంటి చర్చలు ఉండవు

భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తరచుగా పలు మార్లు ఇంటర్వ్యూలలో కీలక ప్రశ్నలకు తెలివైన సమాధానాలు చెప్పి ప్రసిద్ధి చెందారు. ఇప్పుడు కూడా మళ్లీ అదే జరిగింది. శని వారం కి ఇచ్చిన ఇంటర్వ్యూలో జైశంకర్‌ని ఓ ప్రశ్న అడిగారు. ఆ క్రమంలో మీకు డిన్నర్ చేసే అవకాశం వస్తే ఉత్తర కొరియా ప్రధాని కిమ్ జోంగ్ ఉన్ లేదా అమెరికన్ వ్యాపారవేత్త జార్జ్ సోరోస్‌లలో ఎవరితో విందు చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. దీనిపై జైశంకర్ స్పందిస్తూ ఇప్పుడు నవరాత్రులని, తాను ఉపవాస దీక్షలు చేస్తున్నానని వెల్లడించారు.



### ప్రశంసలు

విదేశాంగ మంత్రి జైశంకర్ సమాధానానికి అక్కడ ఉన్న ప్రేక్షకులు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టారు. విదేశాంగ మంత్రి సమాధానానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన ఇచ్చిన సమాధానానికి జనం పెద్ద ఎత్తున ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పెద్ద విమర్శకుడని, అదే సమయంలో భారతదేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో జార్జ్ సోరోస్ జోక్యం చేసుకున్నారని బీజేపీ చాలాసార్లు గతంలో ఆరోపించింది.

### ఎలాంటి చర్చలు ఉండవు

అంతేకాదు సదస్సు సందర్భంగా పాకిస్తాన్‌తో చర్చలు జరపబోమని విదేశాంగ మంత్రి శనివారం మరోసారి స్పష్టం చేశారు. రాజధానిలో జరిగిన ఒక కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల మంత్రి మాట్లాడుతూ, పాకిస్తాన్ పర్యటన బహుపాక్షిక కార్యక్రమంలో భాగమని అన్నారు. భారత్-పాకిస్తాన్ సంబంధాలపై చర్చించేందుకు తాను అక్కడికి వెళ్లడం లేదన్నారు. తాను మంచి సభ్యునిగా ఉండేందుకు మాత్రమే అక్కడికి వెళ్తున్నట్లు చెప్పారు.

### 9 ఏళ్ల తర్వాత విదేశాంగ మంత్రి

విదేశాంగ మంత్రిగా ఎస్. జైశంకర్ తొలిసారి పాకిస్తాన్‌లో పర్యటించనున్నారు. జైశంకర్ గత ఆరేళ్లుగా ఏళ్లుగా మోదీ ప్రభుత్వంలో నిరంతరం విదేశాంగ మంత్రిగా కొనసాగుతున్నారు. ఉగ్రవాదంపై పొరుగుదేశంతో చర్చలు ఆగిపోయిన 9 ఏళ్లకు విదేశాంగ మంత్రి పాకిస్తాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు సుష్మా స్వరాజ్ విదేశాంగ మంత్రిగా ఉన్నప్పుడు చివరిసారిగా ఈ శుత్రదేశంలో పర్యటించారు.

# పాత ప్రసంగాలతో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరు

**న్యూఢిల్లీ:** దేశ ఆర్థిక పరిస్థితికి సంబంధించి ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారంనాడు తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ పదే పదే పాత ప్రసంగాలే పునరావృతం చేసినా దేశ ఆర్థిక వ్యవస్థలో బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలని కప్పిపుచ్చలేరని అన్నారు. 'మేకిన్ ఇండియా' ఘోరంగా విఫలమైందని తప్పుపట్టారు. ప్రజలపై గృహ రుణాల భారం పెరిగిందని, ధరలు పెరిగాయని, తయారీ రంగం కడగండ్ల పాలైందని అన్నారు. "పదే పదే పాతబడిన ప్రసంగాలతో ఆర్థిక వ్యవస్థలో బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను మీరు (ప్రధాని) కప్పిపుచ్చలేరు. 2013-14 నుంచి 1022-23 వరకూ గృహ సంబంధిత ఖర్చులు 241 శాతం పెరిగాయి. గృహ రుణం జీడీపీలో 40 శాతం ఆల్‌టైమ్ రికార్డుకు పెరిగింది. హౌస్‌హోల్డ్ సేవింగ్స్ 50 ఏళ్ల కనిష్ట స్థాయికి పడిపోయాయి. భారతీయ కుటుంబాల ఆదాయం కంటే వినియోగం పెరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే హోమ్ కుక్డ్ వెజ్ తాలీ ధర సెప్టెంబర్‌లో 11 శాతం పెరిగింది. ధరలు పెంచేసి అసంఘటిత రంగం దెబ్బతినడానికి బీజేపీనే కారణం.



కాంగ్రెస్-యూపీఏ హయాంలో పెరిగిన ఇండియా ఎగుమతుల లాభాలను మీ విధానాలతో విస్మరించారు. దీంతో 10 ఏళ్లలో మేక్ ఇన్ ఇండియా ఘోరంగా విఫలమైంది" అని ఖర్గే సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శలు గుప్పించారు.

### డైమండ్ వర్కర్ల ఆత్మహత్యలు

సూరత్‌లోని డైమండ్ వర్కర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి వేతనం 30 శాతానికి తగ్గిపోయిందని, ప్రధానమైన డైమెండ్ యూనిట్లు అతికష్టంగా వారంలో నాలుగు రోజులే పని చేస్తున్నాయని ఖర్గే చెప్పారు. గత ఆరు నెలల్లో 60 మందికి పైగా డైమండ్ వర్కర్లు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం డిమాండ్‌ను కృత్రిమంగా తగ్గించి ఆ పేరుతో వేతనాలు జాప్యం చేస్తోందని, విపక్ష పాలిత రాష్ట్రాలకు నిధులివ్వడంలోనూ జాప్యం చోటుచేసుకుంటోందని విమర్శించారు.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం.. ఒకే కుటుంబంలో ఏడుగురి సజీవదహనం



**ముంబై:** మహారాష్ట్రలోని ముంబైలో ఘోర ప్రమాదం చోటుచేసుకున్నది. ముంబైలోని బెంబూర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు సజీవదహనమయ్యారు. బాధితుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. బాధితులను సమీపంలోని దవాఖానకు తరలించేలోపే మృతిచెందారని అధికారులు తెలిపారు. ప్రమాదానికి షార్ట్‌సర్క్యూటే కారణమని చెప్పారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న షాప్‌లో మంటలు చెలరేగాయని తెలిపారు. క్రమంగా అవి మొదటి అంతస్తుకు వ్యాపించాయన్నారు. ఆ సమయంలో బాధితులంతా గాఢ నిద్రలో ఉండటంతో మరణించారని చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## మెరీనా బీచ్‌లో భారత వైమానిక దళం ఎయిర్ షో..



చెన్నైలోని మెరీనా బీచ్‌లో ఆదివారం భారత వైమానిక దళం మెగా ఎయిర్ షోను ప్రారంభించింది. అక్టోబర్ 8న ఇక్కడ జరగనున్న 92వ వైమానిక దళ దినోత్సవ ఏర్పాట్లలో భాగంగా ఈ షోను నిర్వహిస్తున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. వైమానిక ప్రదర్శనలో రఫేల్, సు-30, మిగ్, జాగ్వార్, తేజస్ మొదలైన 72 రకాల విమానాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. హెలికాప్టర్‌ల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా వైమానిక దళం అధికారులు పేర్కొన్నారు. భారత వైమానిక దళం గరుడ్ కమాండోలు విన్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, తమిళనాడు మంత్రులు, సీనియర్ వైమానిక దళ అధికారులు పాల్గొన్నారు.


# అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన మాజీ సీఎం

**జంషెడ్‌పూర్:** జారా?ండ్ మాజీ ముఖ్యమంత్రి చంపయి సోరెన్ అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు. రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడంతో జంషెడ్‌పూర్‌లోని టాటా మెయిన్ హాస్పిటల్‌లో ఆయనను చేర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని ఆసుపత్రి జీఎం డాక్టర్ సుధీర్ రాయ్ తెలిపారు. కాగా, ఆసుపత్రిలో చేరిన కారణంగా 'మాంఝి పరగణ మహాసమ్మేళన్'కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతానని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చంపయి సోరెన్ చెప్పారు. జేఎంఎం చీఫ్ హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు చేయడంతో గత ఫిబ్రవరి 2న జారా?ండ్ ముఖ్యమంత్రిగా చంపయి సోరెన్ పగ్గాలు చేపట్టారు. ఐదు నెలల తర్వాత జూలైలో హేమంత్ సోరెన్ బెయిలుపై విడుదల కావడంతో సీఎం పదవికి చంపయి సోరెన్ రాజీనామా చేశారు. దీంతో తిరిగి హేమంత్ సోరెన్ సీఎం అయ్యారు. ఈ పరిణామలతో అసంతృప్తి చెందిన చంపయి సోరెన్ గత ఆగస్టు 30న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, అసోం సీఎం హిమంత బిస్వా శర్మ, జారా?ండ్ బీజేపీ అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ సమక్షంలో బీజేపీలో చేరారు. 67 గిరిజన నేత అయిన చంపయి సోరెన్ 'జారా?ండ్ టైగర్'గా పేరుంది. 1990లో జారా?ండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన పోరాటం చేశారు. 2000లో బీహార్ నుంచి జారా?ండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. 1991లో అవిభక్త బీహార్‌లోని సరాయికేల అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత జేఎంఎం టిక్కెట్టుపై 2000, 2005, 2009, 2014, 2019లో వరుసగా గెలుపొందారు.



# వ్యాపారి జాడగల్లంతు.. బ్రిడ్జిపై డ్యామేజీ అయిన కారు

**మంగళూరు:** కర్ణాటకలోని ప్రముఖ వ్యాపారవేత్త బీఎం ముంతాజ్ అలీ ఆదివారం ఉదయం నుంచి కనిపించకుండా పోవడం, ఆయన బీఎండబ్ల్యూ కారు ఒక బ్రిడ్జి వద్ద బాగా డ్యామేజ్ అయి కనిపించడం కలకలం సృష్టించింది. దీనిపై మంగళూరు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. మంగళూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెయిదీన్ బవ సోదరుడైన ముంతాజ్ అలీ ఆదివారం తెల్లవారుజామున 3 గంటలలో తన ఇంటి నుంచి కారులో బయలుదేరాడని, 5 గంటల సమయానికి కులూర్ వంతెన వద్ద ఆగారని చెబుతున్నారు. ఆయన బీఎండబ్లూ కారు డ్యామేజ్ అయినట్టు కనిపిస్తోందని మంగళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ తెలిపారు. ఆయన వంతెన పైనుంచి పక్కనే ఉన్న నదిలోకి దూకేసి ఉండవచ్చనే అనుమానంతో స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, కోస్ట్ గార్డ్ బృందాలు రంగంలోకి దిగినట్టు చెప్పారు. "కులూరు వంతెన వద్ద వ్యాపారవేత్త ముంతాజ్ అలీ కారు కనిపించినట్టు తెల్లవారుజామున మాకు సమాచారం వచ్చింది. ఆయన బ్రిడ్జి నుంచి దూకేసి ఉండవచ్చు. స్థానిక పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు జరుపుతున్నారు" అని అనుపమ్ అగర్వాల్ తెలిపారు. కారు ప్రమాదానికి గురైనట్టు అనుమనిస్తున్నామని అన్నారు. తన తండ్రి కనిపించడం లేదని అలీ కుమార్తె తెల్లవారుజామున పోలీసులకు సమాచారం ఇచ్చిందన్నారు. దర్యాప్తు తరువాత మరిన్ని వివరాలు తెలియజేస్తామని చెప్పారు.



## 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలి: రాహుల్

**కొల్హాపూర్:** రాజ్యంగ పరిరక్షణకు రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇందు కోసం పార్లమెంటులో చట్టాల ఆమోదానికి కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కొల్హాపూర్‌లో జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ, దేశంలో కులగణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందువల్ల ప్రతి కులంలో ఎంతమంది జనాభా ఉన్నారనేది తెలియడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థపై వారికి ఏమేరకు నియంత్రణ ఉందనేది తెలుస్తుందని అన్నారు. "దేశ జనాభాలో 90 శాతం మందికి అవకాశాల తలుపులు మూసేశారు. జనాభాలోని ఒక చిన్నపాటి వర్గమే కీలకమైన విధాన నిర్ణయాలపై ఆధిపత్యం చెలాయిస్తోంది. దేశ జనాభాలో కనీసం 50 శాతం మంది ఓబీసీలు ఉన్నారు. 90 మంది టాప్ ఐఏఎస్ అధికారుల్లో ఈ వర్గం నుంచి కేవలం ముగ్గురే ఉన్నారు. అదేవిధంగా దళితులు, ఆదివాసీలు కలిసి జనాభాలో 23 శాతం ఉన్నారు. కీలక పదవుల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. దళితులు ముగ్గురు, ఆదివాసీలు ఒకరు ఉన్నారు. ఈ వాస్తవాన్ని మరుగుపరచేందుకే జనగణనను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. ఈ వర్గాలను అణగదొక్కేందుకే దళితులు, వెనుకబడిన తరగతులకు చెందిన చరిత్రను పాఠ్యాంశాలలోంచి కనుమరుగు చేస్తున్నారని అన్నారు.

## భూమికి మరో ముప్పు



త్వరలోనే భారీ సౌర తుఫాను భూమిని తాకనున్నది. ఇది కమ్యూనికేషన్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నాసా హెచ్చరించింది. సూర్యుడి ఉపరితలంపై పేలుళ్లు సంభవిస్తుంటాయి. దాని కారణంగా ఏర్పడే కణాలు, అయస్కాంత క్షేత్రాలు, ఇతర పదార్థాలతో కలిసి అవి భూమి వాతావరణాన్ని తాకుతుంటాయి. దీన్నే సౌర తుఫానుగా పేర్కొంటుంటారు. ఇది ఉపగ్రహాలతో పాటు టెలికమ్యూనికేషన్స్‌కు అంతరాయం కలిగించే ఛాన్స్ ఉంటుందని నాసా పేర్కొంది. ఈ సౌర తుఫానును ఇస్రో శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని భారత ఉపగ్రహ ఆపరేటర్స్‌ని భారతీయ అంతిరక్ష పరిశోధనా సంస్థ అప్రమత్తం చేసింది. సౌర తుఫాను నేపథ్యంలో రాబోయే కొద్దిరోజులు కీలమని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ సౌర తుఫాను భారత్‌పై ఎక్కువగా ప్రమాదం ఉండదని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ డైరెక్టర్ డాక్టర్ అన్నపూర్ణి సుబ్రమణియన్ పేర్కొన్నారు. ఇంతకు ముందు వచ్చిన సౌర తుఫాన్‌తో సమానంగా ఉంటుందని చెప్పారు. తాజాగా వచ్చే తుఫాను భూమిని తాకేందుకు మరికొద్ది రోజుల సమయం ఉందన్నారు. భారత్‌పై పెద్దు ప్రభావం ఉండకపోవచ్చన్న ఆయన.. కొంత సమయం వేచి చూడాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది మే మాసంలోనూ బలమైర సౌర తుఫాను భూమిని తాకిన విషయం విధితమే.

## డబుల్ ఇంజిన్ ప్రభుత్వమంటే.. డబుల్ లూటీ..




డబుల్ ఇంజిన్ ప్రభుత్వమంటే.. డబుల్ లూటీ అంటూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికార బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆదివారం జనతా కీ అదాలత్ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం మాట్లాడుతూ ఢిల్లీ ప్రజల ప్రేమ, మద్దతు, నమ్మకమే నా నిజాయితీకి నిదర్శనమన్నారు. యూపీలో గత ఏడేళ్లుగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉందని.. అక్కడ విఫలమయ్యారన్నారు. 22 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఉన్నాయని.. ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం పేరు చెప్పమని వారిని అడగాలన్నారు. గుజరాత్‌లో 30 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నారని.. అక్కడ ఒక్క బడిని కూడా బాగు చేయలేదంటూ విమర్శించారు. అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఉన్నాయని.. అక్కడ చేసిన మంచి పని ఒక్కటి చెప్పాలన్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతారన్నారు. ఢిల్లీలో చేసిన ఏ ఒక్క పనైనా 22 రాష్ట్రాల్లో ఒక్క ఏడాదిలో చేయాలన్నారు. పదేళ్లలో చేసింది ఏమీ లేదని.. 11వ సంవత్సరంలోనైనా ఏదో చేశారనుకుంటారన్నారు. ఢిల్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని తాను ప్రధానికి చెబుతున్నానని.. ఫిబ్రవరిలో 22 రాష్ట్రాల్లో ఒక్కడో ఒక చోట ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. అలా చేస్తే తానే ఎన్నికల్లో మోదీకి ప్రచారం చేస్తానన్నారు. ఢిల్లీ సీఎం అతిషీ మాట్లాడుతూ అత్యంత వేడిలోనూ 24 గంటలు కరెంటు అందుబాటులో ఉన్న ఏకైక ప్రదేశం ఢిల్లీ మాత్రమేనన్నారు. అయినా బిల్లులు జీరో వచ్చాయన్నారు. ఇది అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ అని.. బీజేపీ వ్యతిరేక పార్టీ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలోని మురికివాడలను ఒక్కొక్కటిగా కూల్చివేస్తోందన్నారు. ఆరు నెలల కిందట వృద్ధాప్య పింఛను నిలిపివేసిందని విమర్శించారు.

## గోవాలో ఉద్రిక్తత.. మతపరమైన వ్యాఖ్యలు చేసిన ఆర్ఎస్ఎస్ నేతను అరెస్టు చేయాలని క్రైస్తవులు డిమాండ్



**పనాజీ:** బీజేపీ పాలిత రాష్ట్రమైన గోవాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నేత సుభాష్ వెలింగ్‌కర్, క్యాథలిక్ మిషనరీ సెయింట్ ఫ్రాన్సిస్‌పై చేసిన వివాదస్పద వ్యాఖ్యలపై క్రైస్తవులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పలు ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. ఆర్ఎస్ఎస్ నేతను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఓల్డ్ గోవాలో కూడా స్థానికులు, రాజకీయ నేతలు నిరసనకు దిగారు. దక్షిణ గోవాలోని మార్గోవ్ నగరంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం అర్థరాత్రి వేళ మార్గోవ్‌లోని జాతీయ రహదారిని ఆందోళనకారులు దిగ్బంధించారు. అలాగే పోలీసులతో ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో ఐదుగురు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ప్రజలు శాంతి వహించాలని, సంయమనం పాటించాలని గోవా చర్చి అధికారులు పిలుపునిచ్చారు. కాగా, ఓల్డ్ గోవాలోని చర్చికి సంబంధించిన సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్‌ను విమర్శించిన ఆర్ఎస్ఎస్ గోవా మాజీ చీఫ్ సుభాష్ వెలింగ్‌కర్‌పై 12కుపైగా కేసులు నమోదయ్యాయి. అయితే పోలీసులు ఆయనను ఇంకా అరెస్ట్ చేయలేదు. శనివారం స్థానిక కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెలింగ్‌కర్ దాఖలు చేశారు. అయితే అరెస్టు నుంచి మధ్యంతర ఉపశమనం ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. పిటిషన్‌పై విచారణను సోమవారానికి వాయిదా వేసింది. మరోవైపు గోవా పరిణామాలపై కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ స్పందించారు. బీజేపీ పాలనలోని గోవాలో మత సామరస్యంపై దాడి జరుగుతున్నదని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉద్దేశపూర్వకంగా మతపరమైన ఉద్రిక్తతలను రేకెత్తిస్తున్నాయని ఆరోపించారు.

## అకాలీదళ్ నేతతో ఘర్షణ.. ఆప్ నాయకుడిపై కాల్పులు

**చండీగఢ్:** శిరోమణి అకాలీదళ్ నేత, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇది వారిద్దరి మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఆప్ నాయకుడిపై అకాలీదళ్ నేత కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన ఆప్ నేతను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పంజాబ్‌లోని ఫజిల్కా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శిరోమణి అకాలీదళ్‌కు చెందిన మాజీ ఎంపీ జోరా సింగ్ మాన్ కుమారుడు వర్దేవ్ సింగ్ నోని మాన్ శనివారం తన అనుచరులతో కలిసి పాఠశాలకు సంబంధించిన ఫైల్ క్లియర్ చేయమని అడిగేందుకు బీడీపీవో కార్యాలయానికి వచ్చాడు. అయితే అధికారి నిరాకరించడంతో ఆగ్రహంతో బయటకు వెళ్లాడు. కాగా, బీడీపీవో కార్యాలయం బయట ఉన్న ఆప్ నేత మన్‌దీప్ సింగ్ బ్రార్‌తో వర్దేవ్ సింగ్ వాగ్వాదానికి దిగాడు. ఈ సందర్భంగా వారి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన వర్దేవ్ సింగ్ తన వద్ద ఉన్న గన్‌తో ఆప్ నేత మన్‌దీప్ సింగ్, అతడి అనుచరులపై కాల్పులు జరిపాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ఆప్ నేతను జలాలాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# నిఖిల్ కొత్త సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్

కార్తికేయ, కార్తికేయ 2 సినిమాలతో పాన్ ఇండియా హీరోగా ఎదిగాడు టాలీవుడ్ యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్. ప్రస్తుతం ఈ కుర్ర హీరో స్వయంభుతో పాటు ది ఇండియా హౌస్ అనే సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో తాజాగా మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు నిఖిల్. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం అప్పుడో ఇప్పుడో ఎప్పుడో బొమ్మరిల్లు సినిమాలోని బ్లాక్ బస్టర్ పాట అయిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే పాటను టైటిల్‌గా తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు స్వామిరారా దర్శకుడు సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తుండగా.. ఛత్రపతి, డార్లింగ్ లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ టాప్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రోడక్షన్స్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ మూవీని దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇక ఫస్ట్ లుక్ చూస్తే లవ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. కన్నడ చిత్రం సప్త సాగరాలు దాటి సినిమాతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న రుక్మిణి వసంత్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది.



# ప్రభాస్ సినిమాలో విలన్‌గా చేస్తా

పాన్ ఇండియా నటుడు ప్రభాస్, నటుడు గోపిచంద్‌ల ఫ్రెండ్‌షిప్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. వర్షం సినిమా టైంలో మొదలైన వీరిద్దరి స్నేహం ఇప్పుడు ఇంకా బలంగా మారింది. అప్పుడప్పుడు గోపిచంద్ సినిమాలకు వచ్చి తనను సపోర్ట్ చేస్తుంటాడు ప్రభాస్. అయితే వర్షం తర్వాత ఈ ఇద్దరి కాంబినేషనల్‌లో మళ్లీ సినిమా రాలేదు. ఈ ప్రభాస్, గోపిచంద్‌ల కాంబోలో సినిమా వస్తే చూద్దామని అటు రెబల్ అభిమానులతో పాటు ఇటు గోపిచంద్ ఫ్యాన్స్ కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ విషయంపై తాజాగా స్పందించాడు గోపిచంద్. గోపిచంద్ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం విశ్వం. ఈ సినిమాకు శ్రీను వైట్ల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం అక్టోబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా గోపిచంద్ మళ్లీ విలన్‌గా నటిస్తారా అని రిపోర్టర్ అడుగగా.. విలన్ రోల్ చేయాలని లేదు. కానీ ప్రభాస్ సినిమాలో అయితే విలన్ రోల్ అయితే తప్పకుండా చేస్తాను అంటూ గోపిచంద్ చెప్పుకోచ్చాడు. దీంతో వీరిద్దరి కాంబో ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్నామని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.



# బ్యాక్ టు బ్యాక్ ట్రీట్స్.. సూర్య టీం కంగువ ప్రమోషనల్ స్ట్రాటజీ అదిరింది!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు వస్తున్నాయని తెలిసిందే. వీటిలో ఒకటి పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తున్న కంగువ సూర్య 42వ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు. కాగా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో బ్యాక్ టు బ్యాక్ ప్రమోషనల్ స్ట్రాటజీతో ముందుకెళ్తోంది సూర్య టీం. తాజా సమాచారం ప్రకారం ఈ వారం కంగువ సెకండ్ సింగిల్ రాబోతుంది. ఆడియో లాంచ్ ఈవెంట్ అక్టోబర్ 20న నిర్వహించనున్నారట. అంతేకాదు అక్టోబర్ చివరలో వరల్డ్ వైడ్ ప్రోమోను లాంచ్ చేయనుండగా.. నవంబర్ తొలి వారంలో ట్రైలర్‌ను లాంచ్ చేయనున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీని స్టూడియో గ్రీన్- యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కంగువను నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేయనుంది. కంగువ రెండు పార్టులుగా వస్తుండగా.. పార్టు 1 నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ముందుగా అక్టోబర్ 10న రావాల్సిన ఈ చిత్రాన్ని వెట్టైయాన్‌తో పోటీ ఉండొద్దని భావించిన మేకర్స్ కొత్త విడుదల తేదీని నిర్ణయించారని తెలిసిందే.




# నవంబర్ 14న 'దేవకీ నందన వాసుదేవ'

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవకీ నందన వాసుదేవ జాంబిరెడ్డి, హనుమాన్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథనందిస్తుండగా.. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం విడుదలకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను నవంబర్ 14న విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాలో అశోక్ గల్లా సరసన హీరోయిన్‌గా మాజీ మిస్ ఇండియా (2020) మానస వారణాసి నటిస్తుంది. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ (ఎన్ఆర్ఐ) ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రాఫర్ కాగా తమ్మిరాజు ఎడిటర్. ఇక కార్తికేయ హీరోగా అర్జున్ జంధ్యాల చివరగా డైరెక్ట్ చేసిన గుణ 369 బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సారి ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలని చూస్తున్నాడు అర్జున్ జంధ్యాల.



# బాడీ చూపించి జనాల్ని రప్పించడం నచ్చదు

గ్లామర్ రోల్స్, స్కిన్ షో చేయడంపై అసహనం వ్యక్తం చేశారు తమిళనటి ప్రియా భవానీ శంకర్ ప్యాషన్ పేరుతో శరీరాన్ని చూపించడం తనకు ఇష్టం లేదన్నారు. 'కళ్యాణం కమనీయం' తో తెలుగు తెరకు పరిచయమైన ఆమె కోలీవుడ్‌లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన తదుపరి సినిమా 'బ్లాక్' గురించి మాట్లాడారు. "నా శరీరాన్ని ఒక వస్తువుగా భావించను. ప్రేక్షకులను రప్పించడం కోసం గ్లామర్‌గా కనిపించడం నాకు నచ్చదు. అలాంటి వాటిని అంగీకరించను. కెరీర్ పరంగా ఎప్పుడైనా వెనక్కి తిరిగి చూసుకుంటే ఏ విషయంలోనూ బాధపడకూడదనుకుంటాను. అందుకు అనుగుణంగానే ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటా. నెగెటివ్ రోల్ చేయడానికీ వెనుకాడను. ఎందుకంటే అది నా వృత్తి. అలాగే, ఒక హీరోయిన్‌గా ఫ్యాషన్ పేరుతో కొన్నింటిని ప్రమోట్ చేయలేను" అని అన్నారు. గ్లామర్ పాత్రలు గురించి ఆమె గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. "అతి తక్కువ సమయంలో పామ్‌లోకి వెళ్లి, ఫేం తెచ్చుకోవడానికి గ్లామర్ అనేది అడ్డదారి అని చాలామంది భావిస్తుంటారు. నిజం చెప్పాలంటే అది చాలా కష్టమైన పని. దానిని నేను సౌకర్యవంతంగా భావించలేను. అదీకాక ప్రేక్షకులు నన్ను గ్లామర్ పాత్రల్లో చూడటానికి ఇష్టపడరు" అని అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613